ఉత్సవం.. శోభాయమానం



ఆమనగల్లు: బాలాత్రిపురసుందరీదేవిగా..

దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేడుకల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. దుర్గాదేవికి విశేష పూజలు, కుంకుమార్చనలు, చండీయాగాలు చేయనున్నారు. ఉత్సవాల సమయాల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు రాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.



కడ్తాల్: అన్నపూర్ణేశ్వరిదేవి అలంకరణలో అమ్మవారు



నందివనపర్తిలో..



తలకొండపల్లి: ఖానాపూర్‌లో బతుకమ్మ సంబురాలు



యాచారం: మల్కీజ్‌గూడలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్న గ్రామస్తులు

క్లుప్తంగా

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ ఆమనగల్లు మండల అధ్యక్షుడు జగన్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే మండల పరిధిలోని మాలెపల్లి, పోలెపల్లి గ్రామాల్లో జరిగే గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో వారు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ



మల్లారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నారాయణరెడ్డి

కడ్తాల్: రావిచేడ్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన మల్లారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకుడు మోహన్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీను తదితరులు ఉన్నారు.

'ఉప్పల'కు సత్కారం



వెంకటేశ్‌ను సత్కరిస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకులు

ఆమనగల్లు: మిషన్ భగీరథ పథకం వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను ఆమనగల్లు మండల ఆర్యవైశ్యసంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో వెంకటేశ్‌ను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యుడు మల్లేశ్ కలిశారు. ఆమనగల్లులోని వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానపత్రిక అందజేశారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: మాడుగుల మండలం అన్నెబోయినపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో జైపాల్‌యాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథపథకం వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలాం సేవలు చిరస్మరణీయం



కలాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కడ్తాల్: మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ కొనియాడారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటీ పాఠశాలలో కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కలాం విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతిగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, బిక్కునాయక్, రాజేందర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు సత్యంయాదవ్, జహంగీర్‌అలీ, అజ్గర్‌అలీ, అశోక్, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని శివసాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శశివర్ధన్, అధ్యక్షులుగా రామస్వామి, గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంగూరు మల్లేశం, వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా జంగారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మంగ్య నాయక్, కోశాధికారిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా హనుమంత్, ఉప ప్రచార కార్యదర్శిగా సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య, నారాయణ రెడ్డి, అంజయ్య, సత్యనారాయణ, వినోద్, వెంకటేశ్, సృజనలను ఎన్నుకున్నారు.

హక్కుల కోసం పోరాటం చేయండి

దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డు శంకర్



మాట్లాడుతున్న బొడ్డు శంకర్, మల్లేశ్ తదితరులు

తలకొండపల్లి: దివ్యాంగులు రాజ్యాధికారం దిశలో పయనించాలని, అధికారంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డు శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో దివ్యాంగుల మండలాధ్యక్షుడు మల్లేశ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఐకమత్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పెన్షన్ తప్పా దివ్యాంగులకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. బ్యాంక్‌ల ద్వారా వడ్డీ లేని రుణాలు, డబుల్ బెడ్‌రూం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో దివ్యాంగుల సంక్షేమం కోసం పని చేసే నాయకులనే గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాజిద్, మల్లేశ్, అలీ, వెంకటయ్య, కొండల్‌గౌడ్, అల్వాల్, రాఘవేందర్, జంగయ్య, రజియా, అలివేలు, కళమ్మ, శ్రీను, బాలరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు భేష్

బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత క్యామ మల్లేశ్



సమావేశంలో మాట్లాడుతున్న క్యామ మల్లేశ్

యాచారం: స్వార్థం లేకుండా స్వచ్ఛంద సంస్థలు ప్రజా సేవలు చేయడం ఎంతో అభినందనీయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ కొనియాడారు. మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఆదివారం ఆడాల గణేశ్, వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏవీజీ ఫౌండేషన్ సంస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ప్రజా సేవ చేస్తున్నాయని అన్నారు. పేదలను ప్రభుత్వాల కంటే ముందే సహాయం చేస్తున్న ఘనత ఈ సంస్థలకే దక్కుతుందని పేర్కొన్నారు. స్వార్థం లేకుండా సేవ చేసే వారికి దేవుడు కూడా అండగా ఉంటాడని అన్నారు. అనంతరం ఏవీజీ ఫౌండేషన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత కృష్ణగౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భాషా, నక్కర్తమేడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శివలీల, ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పనిచేసేవారికి గుర్తింపు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న కేశవులు

ఆమనగల్లు: పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గుర్తింపు ఇవ్వాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేశవులు కోరారు. బీఆర్‌ఎస్‌లో గ్రూపులను ప్రోత్సహించొద్దని సూచించారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేశవులు మాట్లాడుతూ జైపాల్‌యాదవ్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కృష్ణయ్య, ఖాదర్, చెన్నారెడ్డి, రమేశ్‌నాయక్, శ్రీనునాయక్, పెద్దయ్య, చంద్రునాయక్, గన్యానాయక్, మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, పబ్బు పరమేశ్, సాయిలు, మల్లేశ్‌నాయక్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్

యాచారం: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ఆ పార్టీ శ్రేణులు ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గునుగల్ గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు యాదయ్య ఆధ్వర్యంలో.. నందివనపర్తి గ్రామంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్యారంటీ పథకాలపై ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుపై ఓటేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని ప్రచారం నిర్వహించారు.



ప్రచారం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

బీఆర్‌ఎస్ సంబురాలు

ఆమనగల్లు: బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. రాజీవ్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ముచ్చటగా మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు అప్పం శ్రీనివాస్, గుత్తి బాలస్వామి, రమేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లిలో..

బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్త, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, నాయకులు నర్సింహ, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ అనురాధ

వంద రోజుల్లో పథకాల అమలు

● మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



శేరిగూడలో ఇంటింటి ప్రచారంలో రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణాన్ని తీర్చుకుందామని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలుచేస్తామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, పాండు రంగారెడ్డి, గురునాథ్‌రెడ్డి, శివకుమార్, జయమ్మ పాల్గొన్నారు.

వచ్చేది స్వర్ణయుగమే

● బీఆర్‌ఎస్ నాయకుడు రమేశ్

మంచాల: బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆ పార్టీ మంచాల మండల అధ్యక్షుడు రమేశ్ కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలవుతుందన్నారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజారంజక పాలనకు దారి తీస్తుందన్నారు. బడుగు, బలహీనవర్గాలకు మేలు చేయాలని లక్ష్యంతో బీఆర్‌ఎస్ ముందుకు పోతుందన్నారు. ఈ సారి అధికారంలోకి రాగానే ఆసరా ఫించన్ రూ.5016కు పెంచుతామని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ, దివ్యాంగులకు ఫించన్ రూ.6016కు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీపీ నర్మద, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రవి, ప్రధాన కార్యదర్శి బహదూర్, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొద్ది మార్పులతో ఆరోగ్యం పదిలం

● ప్రకృతి వైద్య నిపుణుడు రామచంద్రరావు

హయత్‌నగర్: కొద్దిపాటి మార్పులతో ఆయుర్వేద ఔషధాలు తీసుకుంటూ ప్రకృతికి అనుగుణంగా జీవిస్తే రోగాల నుంచి బయటపడొచ్చని ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ రామచంద్రరావు సూచించారు. ప్రతిఒక్కరూ ప్రకృతి జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. జాతీయ నేచురోపతి డేను పురస్కరించుకుని ఈ నెల 18, 19వ తేదీల్లో హైదరాబాద్‌లోని నాంపల్లి తెలుగు లలిత కళాతోరణంలో నిర్వహించే ప్రకృతి వైద్య ఆరోగ్య సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని కుంట్లూర్‌లో గాంధేయన్ కళాశాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతితో ప్రజల జీవనం విధానం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రకృతి జీవన విధానం అలవర్చుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో గాంధేయన్ సంస్థల ప్రతినిధులు గోనారెడ్డి, పురుషోత్తంరెడ్డి, అప్పారావు, ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పట్నం' గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని ఆదిబట్ల మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగయ్య ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మంగళపల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉందని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్ రూ.2016 నుంచి రూ.5016కు పెంచడం శుభపరిణామమన్నారు. దివ్యాంగుల పెన్షన్ రూ.4,016 నుంచి రూ.6016కు పెంచుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. రైతుబంధు ద్వారా ఎకరానికి రూ.10వేల నుంచి రూ.16వేలకు పెంచుతామని తెలిపారు. అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3,000 అందిస్తామని ప్రకటించడం సంతోషకరమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకు రావడానికి అందరూ పనిచేయాలని కోరారు.

బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

ఎంపీపీ కృపేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృపేష్

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కృపేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడు, పోచారం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృపేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు దిమ్మతిరుగుతోందని ఎద్దేవా చేశారు. మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాంరెడ్డి, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌యాదవ్‌ను గెలిపిద్దాం

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలిపిద్దామని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గానుగుమార్లతండా గ్రామ పంచాయతీలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతాయని, బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, నాయకులు సేవ్యా, పాండు, శ్రీను, లక్ష్మన్, లక్పతినాయక్,శంకర్, సూర్య, కిషన్ తదితరులు ఉన్నారు.

ఎర్రకుంట అభివృద్ధికి కృషి

మహేశ్వరం: అభివృద్ధి పనులు పూర్తయితే ఎర్రకుంట రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జల్‌పల్లి కౌన్సిలర్ దిల్రుసా హసన్ షా అన్నారు. ఆదివారం ఆయన బారా మల్సీస్ ప్రాంతంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూ.92 లక్షల వ్యయంతో ఎర్రకుంటలో సీసీ, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయన్నారు.

డాక్యుమెంట్ పోయినది
Packiam Thumburaj Samuel S/o. Thumburaj R/o. Jangpura, New Delhi పెద్ద అంబర్‌పేటలోని సర్వే నెం. 668 నుండి 674లో 200 చుగజాల ప్లాట్ నెం: 12 యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ నెం: 7131/1992 నేను పెద్ద అంబర్‌పేట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్తుండగా దారిలో ఎక్కడో పడిపోయినది దొరికిన వారు క్రింది నంబరులో తెలుపగలరు.
✆ 7075560878



గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అధికారంలోకి రాగానే..

కడ్తాల్: రాష్ట్రంలో అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కడ్తాల్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ తెలిపారు. గ్యారంటీ పథకాలపై ఆదివారం గుర్లకుంటతండాలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో సాధించింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబ, నాయకులు చందోజీ, భాస్కర్ రెడ్డి, అశోక్, లక్ష్మయ్య, సత్యంయాదవ్, రాంచందర్, జహంగీర్ అలీ, నరేశ్, రాజేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన కాంగ్రెస్ నాయకులు

తుర్కయంజాల్: గ్రూప్–2 నోటిఫికేషన్ రద్దు చేయడంతో మనస్థాపానికి గురయి ఆత్మహత్యకు పాల్పడిన ప్రవల్లిక ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆదివారం తుర్కయంజాల్‌లో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందని, పరీక్షలు నిర్వహించడం చేత కాకపోవడంతో చేతులెత్తేసిందని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకుర్మ కుమార్, నర్సింహ, అర్జున్, కిషన్, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు సన్మానం



కానిస్టేబుల్ శిక్షణకు ఎంపికైన వారిని సన్మానిస్తున్న వెంకటేశ్

తలకొండపల్లి: పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులను ఆదివారం మిషన్ భగీరథ పథకం కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పదవులకు అధిరోహించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో కానిస్టేబుల్ శిక్షణకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, సర్పంచ్ హన్మనాయక్, ఎస్ఐ నవీన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.